www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 8 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



త్వరలో నూతన ఆరోగ్యశ్రీ కార్డులు

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజలందరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకునేలా ప్రతి ఒక్కరికి నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక డైకస్‌రోడ్డు ప్రాంతంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో డా.వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అనే కరపత్రాలను ఆత్మకూరు ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డితో కలిసి మంత్రి ఆవిష్కరించారు. మంత్రి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు వెళ్లి ఆరోగ్యశ్రీ కరపత్రాలు అందించి ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఎలా వైద్యం పొందాలో ప్రజలకు అవగాహన కల్పిస్తారన్నారు. జనవరి 18 నుంచి అర్హులందరికి నూతన ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తుపాన్ బాధిత ప్రజలను ఆదుకోవడంలో

ప్రభుత్వం వైఫల్యం

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు : మిచాంగ్ తుపాన్ బాధిత ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. గురువారం నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తుపాన్ వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితిని పూర్తిగా చక్కదిద్దామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామంటూ ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారనే తపప ఆ దిశగా పనులు జరగడం లేదన్నారు. తుపాన్ వల్ల జిల్లాకు అపారమైన నష్టం చేకూరిందన్నారు. కార్పోరేషన్ పరిధిలో పలు రహదారులు కాలువులను, చెరువులను తలపించే విధంగా దర్శనమిస్తున్నాయన్నారు. నిరుపేదలు నివసిస్తున్న ఆర్‌డిటి కాలనీకి విద్యుత్ సరఫరా నోచుకోక ఆ కాలనీ వాసులు అంధకారంలో జీవనం సాగిస్తున్నారు. తమకు తాగేందుకు నీటిని సరఫరా చేయాలని భగత్ సింగ్ కాలనీ ప్రాంతానికి చెందిన ప్రజలు సమీప సచివాలయం ఎదుట ఆందోళన చేశారన్నారు. దాదాపుగా 5 రోజుల నుంచి నగర, రూరల్ ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. తోటపల్లిగూడూరు మండలం, ఇందుకూరు పేట మండలం, కోవూరు,అల్లూరు, విడవలూరు తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ ఇప్పటికీ జరగలేదన్నారు. నేటికీ తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రాంతాల ప్రజలను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. తుఫాన్ బాధితులకు నిత్యావసర వస్తువులు, నష్టపరిహారం రూ. 2500లు అందజేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఆ పరిహారం ఇంటికి ఒక ప్రక్క గోడ నిర్మాణానికి సరిపోదన్నారు. ఒక్కో ఇంటికి రూ.25వేలు అందజేయాలన్నారు. పాక్షికంగా దెబ్బతిన్న వారికి రూ.10వేలు అందజేయాలన్నారు. తక్షణమే అధికారులు తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటిని సందర్శించి నష్టాన్ని లెక్కకట్టి ప్రజలకు పరిహారం అందజేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక ఎకరాకు ప్రభుత్వం రూ.30 వేలు నష్టపరిహారంగా అందజేయాల్సిన అవసరముందన్నారు. ఉలపాడు ప్రాంతంలో సపోట, పొదలకూరు ప్రాంతంలో నిమ్మ తోటలు ధ్వంసమయ్యాయన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన రానిపక్షంలో ప్రజలందరినీ సమీకరించుకొని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2015లో తుఫాన్ సంభవించిన సమయంలో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని, ఇటువంటి సమస్య పునరావృతం కాకూడదన్న సంకల్పంతో శాశ్విత పరిష్కారం చూపాలని భావించి డ్రైయిన్ల నిర్మాణానికి చర్యలు తీసుకుందన్నారు. ఆ పనులు పూర్తి కాకపోవడంతో తుఫాన్ సంభవించిన ప్రతి సారీ అనేక కుటుంబాలు జలదిగ్బంధంలో చికుక్కుంటు న్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్పోరేషన్ పరిధిలో ఉన్న 14 పంట కాలువలకు సంబంధించి పూర్తిస్థాయిలో డ్రైయిన్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఎన్యూమరేషన్ పూర్తి చేసి పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం అందజేయాలన్నారు. నిత్యావ సరాలు పంపిణీ చేయాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం. మోహన్‌రావు, జిల్లా నాయకులు కత్తి శ్రీనివాసులు, షేక్ మస్తాన్ బి, జి.నాగేశ్వరరావు, అజీజ్ పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంట మొక్కలను చూపుతున్న సిపిఎం నాయకులు

సైనిక సంక్షేమ నిధికి విరాళాలు

ప్రజాశక్తి-నెల్లూరు : సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని సైనికులు, మాజీ సైనిక కుటుంబాలకు కలెక్టర్ యం. హరి నారాయణన్ శుభాకాంక్షలు తెలిపారు గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యా యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సాహసోపేత అమరజవానులకు వందనం సమర్పించేదుకు, వారి కుటుంబాలకు చేయూతనివ్వేందుకు గానూ సాయుధ దళాల దినోత్సవాన్ని జరుపు కుంటున్నామన్నారు. సాయుధ దళాల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్.సి.సి విద్యార్థులు పతాక నిధికి విరాళాలు సేకరించేందుకు నగరంలోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తారన్నారు. విరివిగా విరాళాలు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయ సిబ్బంది, 10 ఏ సెకండ్ ఆఫీసర్ జి. సురేంద్ర బాబు, 24 ఏ బెటాలియన్ ఎన్.సి.సి నుండి బాల బ్రహ్మచారి ఉన్నారు.

ఆహార పొట్లాలు అందజేస్తున్న దృశ్యం

తుపాన్ బాధితులకు అన్నదానం

ప్రజాశక్తి-నెల్లూరు ఏక్తా యాంటీ కరప్షన్,సిపిఎం ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ వై ఎస్ ఆర్ నగర్ గిరిజన కాలని లో మిచాంగ్ తుపాన్ బాధితులకు ఆనదానం నిర్వహించారు. ఏక్తా యాంటీ కరప్షన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కె మహబూబ్ బాషా మాట్లాడుతూ ఏక్తా యాంటీ కరప్షన్ ఆలిండియా జనరల్ సెక్రెటరీ కె అబ్దుల్ రెహమాన్ సహకారంతో ఈ రోజు మిచాంగ్ తుపాన్ బాధితులకు సిపిఎంనాయకులతో కలసి గిరిజనులకు అన్నదానం చేశారు. అవాజ్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ కె గౌస్ పీర్, సిపిఎం నాయకులు కండే కోటేశ్వరరావు, ఏక్తా యాంటీ కరప్షన్ జిల్లా కమిటీ సభ్యులు తలారి వెంకటయ్య,ఎస్ కె షబ్బీర్ బాషా,ఎస్ కే ఖాదర్ భాష, కె సుధాకర్,ఎస్ కె జుబేర్,ఎస్ కే హుసేన్ బాష, కె సుధాకర్ ఉన్నారు.

రైతులను ఆదుకుంటాం..

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు : తుఫాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలంలో మిచాంగ్ తుపాన్‌కు దెబ్బతిన్న పంటలను గురువారం ఆయన పరిశీలించారు. మండలంలోని చాటగొట్ల, అయ్యగారిపాలెం, తాటిపర్తి గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తమది రైతు పక్షపాత ప్రభుత్వ మన్నారు.రైతులు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. అంచనాలు రూపొందించాక ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం రైతులను ఆదుకుంటామన్నారు. ఆయన వెంట మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల వైసిపి నాయకులు ఉన్నారు.

దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న మంత్రి కాకాణి

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్

పేద మహిళలకు ఆర్థికంగా తోడ్పాటునందించి వారిని ఉన్నత స్థాయికి చేర్చాలన్న లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద ఎస్‌సి, ఎస్‌టి, పొదుపు సంఘాల మహిళలకు సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా శక్తి ఉన్నతి పథకం ద్వారా ఆటోలను అందజేస్తున్నారు. అందులో భాగంగా జిల్లాలో మహిళా శక్తి ఉన్నతి పథకానికి అర్హులైన ఎస్‌సి, ఎస్‌టి పొదుపు సంఘాల మహిళలకు గురువారం మంత్రి కాకాణి క్యాంపు కార్యాలయంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డిలి రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణ్, ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, నగర మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులతో కలిసి మహిళాశక్తి ఆటోలను పంపిణీ చేశారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డితో కలిసి ఆదాల ప్రభాకర్ రెడ్డి పచ్చ జెండా ఊపి ఉన్నతి మహిళా శక్తి ఆటోల తాళాలను లబ్ధిదారులకు అందజేశారు.ఎఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వర రెడ్డి, జెడ్‌పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, సీనియర్ వైఎస్‌ఆర్‌పి నాయకులు స్వర్ణ వెంకయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, జిల్లా బిఎస్‌ఎన్‌ఎల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు వేలూరు శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

ఆటోలను ప్రారంభిస్తున్న మంత్రి

పారదర్శకంగా పంట నష్టం అంచనా : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :మిచాంగ్‌కారణంగా దెబ్బ తిన్న వరి నారుమళ్లు, ఉద్యాన పంట నష్టాల ప్రాథమిక అంచనాలను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ యం. హరి నారాయణన్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కోవూరు నియోజవర్గ పరిధిలోని ఇందుకూరుపేట మండలం, ఇందుకూరుపేట గ్రామంలో మిచౌంగ్ తుఫాను దాటికి దెబ్బతిన్న వరి పంట పొలాలను గురువారం కలెక్టర్ హరి నారాయణన్ స్వయంగా పరిశీలించారు. తహాశీల్దార్ సుబ్బయ్య , వ్యవసాయ శాఖ ఎడి ప్రేమ్ కుమార్, ఎంపిడిఓ నాగేంద్ర ఉన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు :అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి, రహమతునిస మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం నెల 12న రాష్ట్రవ్యాప్తంగా సమ్మె జరుగుతుందన్నారు. కందుకూరు ప్రాజెక్టులో పరిధిలో ఉన్న టీచర్లు ఆయాలు అందరూ పాల్గొని జయప్రదం ఏయాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ప్రాజెక్ట్ గౌర వాధ్యక్షులు ఎస్‌ఎ గౌస్, అంగన్వాడి రాష్ట్ర కమిటీ నాయకులు ఏ అనురాధ, అంగన్వాడి కందుకూరు ప్రాజెక్టు లీడర్లు ఉమామహేశ్వరి, మస్తానమ్మ, కేశవ కుమారి ఉన్నారు.

అధికారుల సేవలు అభినందనీయం : ఎంఎల్‌సి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : గత నాలుగు రోజులుగా మిచాంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలతో జిల్లా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అయితే జిల్లా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తమై నష్ట నివారణ చర్యలు చేపట్టిందని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో మీడి యాతో మాట్లాడారు. కలెక్టర్ ఎం హరి నారాయణన్, ఎస్‌పి తిరు మలేశ్వర్ రెడ్డి తుఫాను బాధితులను ఆదు కోవడంలో అహర్నిశలు శ్రమిం చారని తెలిపారు. 21 వేల మంది తుఫాను బాధితులను సురక్షిత ప్రాం తాలకు తరలించి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌సి పి చంద్రశేఖర్‌రెడ్డి

ఓటు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధమని.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఈ నెల 9 వ తేదీ లోపు ఓటు నమోదు చేసుకోవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం యువతను అన్ని విధాలా మోసం చేస్తూ కాలం వెలిబుచ్చుతుందన్నారు.

చెరువుకు గండి..!

తోటపల్లిగూడూరు :మిచాంగ్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు తోటపల్లిగూడూరు చెరువుకు భారీగా వరద నీరు చేరింది. ఈ నేపథ్యంలో తోటపల్లిగూడూరు సమీపంలో మూడో తూము పక్కన చెరువుకు గండి పడింది. చెరువుకు గండి పడడంతో పొంచి ఉన్న ప్రమాదన్ని పసిగట్టిన స్థానిక వైసిపి నాయకులు, ఎఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్ సమాచారాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి దష్టికి తీసుకెళ్లడమే కాకుండా, గ్రామస్థులను అప్రమత్తం చేసి ఇసుక బస్తాలతో చెరువుకు పడ్డ గండికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దాంతో చెరువు కింద వున్న తోటపల్లిగూడూరు, కొత్తూరు, డక్కిలివారిపాలెం గ్రామాలకు వరద ముంపు తప్పింది.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పరిశీలన

తోటపల్లిగూడూరు :'ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ఎంపిడిఒ ప్రత్యూష రెడ్డి గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ తోటపల్లిగూడూరు మండలంలోని చింతోపు, సౌత్ ఆములూరు, వరకవిపూడి, కోడూరు, వరిగొండ, తోటపల్లిగూడూరు, చిన్నచెరుకూరు సచివాలయాల్లో ఆటాడుదాం ఆంధ్ర టోర్నమెంట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు.సచి వాలయం సిబ్బంది, వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం కలిగించారు. గ్రామీణ ప్రాంతాల యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రత్యూష రెడ్డి తెలిపారు. సచివాలయ సిబ్బంది గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తి తీర్చరూ..

తోటపల్లిగూడూరు :మిచాంగ్ తుఫాన్ కారణంగా తాగడానికి నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు గురించి పట్టించుకోరా అంటూ సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు ప్రశ్నించారు. గురువారం అయన మండలంలో తుఫాన్ ప్రభావ ప్రాంతాల్లో పర్యటించారు. సురేష్ నాయుడు మాట్లాడుతూ తుఫాన్ కారణంగా కరెంటు స్తంభాలు పడిపోయాయన్నారు. తాగడానికి నీళ్లు లేక సర్వేపల్లి నియోజ కవర్గంలోని 117 పంచాయతీల్లో ప్రజలు అవస్థలు పడుతుంటే ఏ ఒక్కర పట్టించుకోవడం లేదన్నారు. వీర మహిళ గుమ్మినేని వాణి, భవాని మండల నాయకులు శరత్, వెంకటాచలం మండల కార్యదర్శి శ్రీహరి, ప్రసాద్ ఉన్నారు.

వసతి గృహంలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

పొదలకూరు రోడ్డులోని గిరిజన బాలికల వసతి గృహాన్ని జిల్లా మలేరియా అధికారిణి ఈ.హుస్సేనమ్మ తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వసతి గహం నందు దోమలు రాకుండా కిటికీలకు దోమల మెష్ వున్నాయా లేవా అని పరిశీలించారు, గత నెలలో ఉన్నతాధికారుల ఆదేశానుసారం వసతి గృహ కిటికీలకు మెష్ లు బిగించ వలెనని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మలేరియా విభాగం నుండి జిల్లాలోని పలు వసతి గృహ అధికారులకు నోటీసులు అందజేశారు. ఈ క్రమంలో నోటీసులు అందుకున్న వసతి గృహ అధికారుల పర్యవేక్షణలో ఉన్న వసతి గృహాలను తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి గారు, మలేరియా హెల్త్ సూపర్ వైజర్ శ్రీధర్, మలేరియా హెల్త్ అసిస్టెంట్ నంద కుమార్, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

పొగాకు పంట పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు : మిచాంగ్ తుపాన్‌కు ప్రభావితమైన పొగాకు పంటను కందుకూరు పొగాకు బోర్డు అధికారి చెన్ రామ్ మీనా పరిశీలించారు. సింగర బొట్ల పలెం, హాజి పాలెం, వెల్లటూరు, రావులకొల్లు, చెన్నిపాడు, బాలిరెడ్డి పాలెం, మేకపాడు, తదితర గ్రామాల్లో పొగాకు పంటను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు. మొదటగా పంట వేసిన పొలాలలో నీరు లేకుండా చూడాలన్నారు. వీలైనంత త్వరగా పొలంలో మురుగు నీటివసతి కల్పించి నీరు నిలవకుండా చూడాలన్నారు.

దుప్పట్లు పంపిణీ

ఉలవపాడు : ఉలవపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ఎంతో కాలం ఉండి పేదలకు వైద్యం కల్పించిన డాక్టర్ సతీష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు గురువారం రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఇన్చార్జి సూపర్డెంట్ డాక్టర్ ఐశ్వర్య మాట్లాడుతూ గతంలో వైద్యశాల రోగులకు విలువైన వైద్యం అందించి బదిలీపై వెళ్లిన డాక్టర్ సతీష్ కతజ్ఞతలుగా ఆయన పుట్టినరోజున రోగులకు దుప్పట్లు అందించడం అభినందనమని ఆమె పేర్కొన్నారు. ఆయన అభిమానులు వైద్యశాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

రైతులను ఆదుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు :తుఫాను నేపథ్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా కందుకూరు నియోజకవర్గం లో పంటలు కోల్పోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కందుకూరు నియోజకవర్గం లోని ప్రజలు అధిక శాతం వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు.

ఓటర్లకు అవగాహన

ప్రజాశక్తి -కలువాయి :కలువాయి మండలంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఓటర్లకు తహశీల్దార్ స్వర్ణ అవగాహన కల్పించారు. కలువాయి -1 సచివాల యం లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను ఎర్పాటు చేసి ఓటర్లకు ఓటు వేసే విధానం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆర్ ఐ మస్తాన్, విఆర్‌ఒలు దొరసాణమ్మ, కరుణ కర్, జూనియర్ అసిస్టెంట్ అబ్బాస్ ఉన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రభుత్వ ఐ.టి.ఐ.ఆధ్వర్యంలో పిఎంకెవివై 4.0 పథకం ద్వారా యువతి యువకులకు 18 ఏళ్లు నిండి, పది ఉత్తీర్ణత సాధించిన అర్హత గల నిరుద్యోగులకు స్వల్ప కాలికా మూడు నెలల డోమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (కంప్యూటర్) కోసం ఉచిత శిక్షణ కోర్సు ఈనెల రెండో ప్రారంభిస్తున్నామని ప్రభుత్వ ఐ.టి.ఐ.కందుకూరు ప్రిన్సిపాల్ .జె.హెచ్. హర్షవర్ధన్ తెలిపారు. పూర్తి వివరాలకు 8185955585, 9182491072,9177460894 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

'ప్రకాశం' విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కందుకూరు:కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్.సి.సి క్యాడెట్ల. సాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా గురువారం ఒంగోలులో జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. యుద్ధంలో మరణించిన, శాశ్వత అంగవైకల్యం కలిగిన మాజీ సైనికులు, ప్రస్తుతం సైన్యంలో సేవలందిస్తున్న సైనికులు వారి కుటుం బాల పునరావాసం మరియు వారి సంక్షేమం కోసం ప్రకాశం ఎన్.సి.సి విద్యార్థులు విరాళాలు సేకరిస్తున్నారు. వారు స్వచ్ఛంద విరాళాల సేకరణ కార్య క్రమంలో పాల్గొనడం హర్షదాయకమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య వ్యక్తం చేశారు.

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని చాటగొట్ల గ్రామంలోని రామ మందిరం సమీపంలో గల ఎన్నో ఏళ్లనాటి రావిచెట్టు కూలడానికి సిద్ధంగా ఉంది. మిచాంగ్ తుఫాను ప్రభావంతో ఆ రావి చెట్టులోని కొంత భాగం ఇప్పటికే నేలకొరిగింది. పంచాయతీ వారు కూలిన ఆ సగం చెట్టును మాత్రమే తొలగించారు. మిగిలిన సగభాగం చెట్టు ఉనికి కూడా ప్రమాద భరితంగా ఉంది. ఏ క్షణానైనా కూలిపోవచ్చునని ప్రజలు భావిస్తున్నారు. ప్రమాదకరంగా వున్న ఆ చెట్టును తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తారు రోడ్డు కుంగింది..

ప్రజాశక్తి -పొదలకూరు : పొదలకూరు మండలం, చాటగొట్ల బిరదవోలు గ్రామాలను కలుపుతూ నూతనంగా నిర్మించిన తారు రోడ్డు నెల తిరగకముందే కుంగిపోయింది. ఆ రోడ్డులో ఇటీవల ఓ భూస్వామి చెప్పాపెట్టకుండా భారీ ఎత్తున స్పీడ్ బ్రేకర్ నిర్మించారు. అది గమనించని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ద్విచక్ర వాహనం అదుపుతప్పి అక్కడికక్కడే మరణించాడు. రోడ్డు నిర్మించి నెల కూడా కాలేదు.. అప్పుడే కుంగిపోయిందంటే నాసిరకం నిర్మాణం చేపట్టి వుంటారని పలువురు ఆరోపిస్తున్నారు.

త్వరితగతిన సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నెల్లూరు నగరంలోని ఎన్‌టిఆర్ నగర్, రాయపుపాళెం, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ యాదవ్ పర్యటిం చారు. ఆయన వెంట అధికారులు ఉన్నారు. తుఫాన్ గాలులకు నేపథ్యంలో దాదాపు రెండు రోజుల పాటు 250 పైగా విద్యుత్ స్తంభాలు, వందలాది చెట్లు పడిపోవడం, విద్యుత్ లైన్లు దెబ్బతిన్నాయి. వర్షం తగ్గిన వెంటనే విద్యుత్, మునిసిపల్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది దాదాపు 90 శాతం వరకు త్వరి తగతిన సమస్యలు పరిష్కరించారని ఎంఎల్‌ఎ తెలిపారు. వారందరికీ ఆయన అభినందనలు తెలిపారు. కార్పొరేటర్ గొతం అరుణ, బాలకష్ణ, పి.షాకేష్ రెడ్డి,సుప్రియ, సుహసినీ,నాగేంద్ర, డి.చంద్ర మోహన్, తిరుపాల్ ఉన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి-నెల్లూరు :భారీ వర్షాల కారణంగా జిల్లాల్లో అతలాకుతల మైన విద్యుత్ సరఫరాను అతి తక్కువ సమ యంలో పునరుద్ధరించామని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. సరఫరాను పున రుద్ధరించేందుకు సిఎండి సంతోష రావు గత మూడు రోజులుగా జిల్లాలోనే ఉంటూ సరఫరా పునరుద్ధరణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ఉధతి కొనసాగుతున్న ప్రాంతాల్లో సంస్థ అధికారులు, సిబ్బంది రేయింబవళ్ల శ్రమించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం ప్రశంసనీయమన్నారు.విద్యుత్ సమస్యలపై వినియోగదా రులు టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333 కాల్ చేయవచ్చన్నారు. సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేసి సమస్యలను తెలియ జేయవచ్చన్నారు.

వధువుకు ఆశీర్వాదం

ప్రజాశక్తి - లింగసముద్రం : గంగపాలెం మాజీ ఎంపిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు అత్తంటి రంగయ్య మనవరాలు, అత్తంటి వెంకట్రావు, క్రిష్ణవేణిల కుమార్తె చందన వివాహం గురువారం జరిగింది. మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు పాల్గొని వధువు చందనను ఆశీర్వదించారు. టిడిపి నాయకులు నీలం బ్రహ్మారెడ్డి,గొల్లపల్లి వెంకటేశ్వర్లు, గాలంకి ప్రసాద్,అర్థాకుల చినసత్యం ,బొజ్జా శ్రీనువాసులు పాల్గొన్నారు.

వధువు చందనను ఆశీర్వదిస్తున్న టిడిపి మండల అధ్యక్షులు గోపాలరావు

తుపాన్ బాధితులకు సాయం

ప్రజాశక్తి - లింగసముద్రం :యర్రారెడ్డిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన తుపాన్ పునరా వాసకేంద్రంలో ఉన్న ఎస్‌టి కుటుంబాలకు నిత్య వసర సరుకులతో పాటు ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం అందించింది. దీంతో తహశీల్దార్ టి.ప్రసాద్, వైసిపి మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి, సర్పంచ్ డబ్బుగొట్టు మల్లికార్జున ప్రతి కుటుంబానికి 25 కేజీలు బియ్యం, ఒక కేజీ ఆయిల్, ఒక కేజీ ఎర్రగడ్డలు,కేజీ కందిపప్పు,కేజీ బంగాలదుంపలు అందజేశారు. రూ. 2500 నగదును కుటుంబాలకు ఇచ్చారు. వైసిపి నాయకులు వెన్నపూస కొండారెడ్డి, సచివాలయం కన్వీనర్ వెన్నపూస మాలకొండయ్య, మల్లే కొండలు, సచివాలయం సిబ్బంది.

మండపం నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-కందుకూరు :అంకమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణం మొదటి దశ జరిగింది. రెండో దశ రూ. నాలుగుకోట్లతో నిర్మించే అనివేటి మండప నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. భక్తులు తమ వంతు విరాళాలు అందజేస్తున్నారు. గురువారం కీర్తిశేషులు బోరుబోట్ల వెంకట కష్ణసాయి జ్ఞాపకార్థం వారి భార్య భానుమతి రూ. 25వేలు అనివేటి మండపం నిర్మాణానికి ఎంఎల్‌ఎ మహీధర్ రెడ్డి సమక్షంలో అందజేశారు. కమిటీ సభ్యులు కొండూరు వసంతరావు కొడాలి కోటేశ్వరరావు, ఎం మాల్యాద్రి ఉన్నారు.

కార్యాలయం ప్రారంభోత్సవంలో 'ఇంటూరి'

కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని యర్రగొండపాలెం యర్రగొం డపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ టిడిపి కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో కలిసి కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-ముత్తుకూరు: తుపాన్ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం ఆధ్వర్యంలో ముత్తుకూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య మాట్లాడుతూ మండలంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ఆదుకొని ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం చెల్లించాలని, ప్రజానీకానికి ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్పందిస్తూ పై అధికారుల దష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతానని వారు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు నక్క రాధయ్య, షేక్ మస్తాన్, నక్కశ్యాంప్రసాద్, దుంపల ఏడుకొండలు, హిమాంస, మహిళా సంఘం నాయకురాలు మన్నే పద్మమ్మ, తిరుపతి పార్వతి, తదితర మహిళలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి: వెంకన్నపాలెం ఎస్టీ కాలనీలో మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త కొట్టె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశీస్సులు మేరకు నిరుపేదలను ఎక్కడ ఉండే అక్కడ జనసేన పార్టీ ఉందని వాళ్ళ కష్టాలు పంచుకోవడంలో జనసేన పార్టీ ఉంటుందన్నారు. తుపాను హెచ్చరికలు వాతావరణ శాఖ చెప్పినప్పుడుకి ముందు జాగ్రత్తలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం కలిగిరి మండల అధ్యక్షులు బండారు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు తుఫాన్ కారణంగా పనులు లేక ఇబ్బంది పడుతున్న నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం మాత్రమే కాదు రానున్న రోజుల్లో ప్రజాప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. ఇలాంటి పేదలకు చేదోడువాదోడుగా ఉంటామన్నారు.కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ నాయకులు నిమ్మలపల్లి రామ చైతన్య, కమతం శ్రీనివాసులు, జనసైనికులు సురేష్, కార్తీక్, సునీల్, క్రిష్ణ, నరసింహ, సాయి, వినోద్, సంతోష్, వేణు పాల్గొన్నారు

కిట్లు అందజేత

ప్రజాశక్తి-కావలిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు సందర్భంగా ఈరోజు ఎంపీడీఓ కార్యాలయం లో అందుకు సంబంధించిన కిట్లను ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్క సచివాలయానికి ఒక కిట్టును సచివాలయ సిబ్బందికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి యువత ప్రతిభను బయటికి తీయాలని ఒక గొప్ప కార్యక్రమం "ఆడుదాం ఆంధ్రా" క్రీడా పోటీలు నిర్వహిస్తున్నందుకు ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని యువతీ, యువకులు, ఆడుదాం ఆంధ్రా క్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకొని ఆటల పోటీలలో పాల్గొని వారి ప్రతిభను చూపాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఒ శీనా నాయక్, ఎంపీడీఓ ఏవి కష్ణమోహన్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఎంపీపీ ఆలూరి కొండమ్మ, జెడ్పిటిసి జంపాన్ని రాఘవులు, ఏఎంసీ చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, కామరాజు ,కనుమర్లపూడి నారాయణ, గంధం ప్రసన్నాంజనేయులు, వైసీపీ నాయకులు మండల పరిధిలోని అన్ని సచివాలయాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

కిట్లు చూపిస్తున్న ఎంఎల్ఎ

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: తుపాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని లేబూరు గ్రామంలో మునకకి గురైన పంట పొలాలను సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, సీపీఎం రైతు సంఘం నాయకులు తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి సిపిఎం నేతలతో కలిసి పంట పొలాలను, నారు మళ్లను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపరిహారంతో పాటు విత్తనాలను అందించాలన్నారు. తుపాను ముగిసి మూడవ రోజు గడుస్తున్న కూడా ప్రభుత్వం లేబూరు గ్రామంలో ప్రజలకు ఏ సహాయ సహకారాలు అందించలేదన్నారు.ఇకనైనా అధికారులు స్పందించి తమ గ్రామాన్ని సందర్శించి తక్షణ సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు

కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులతో క్యాస్ట్ సర్వే పై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దారు జగదీష్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలు పరిగణన లోనికి తీసుకుని సర్వే పారదర్శకంగా నిర్వహింపబడుతుందని తెలిపారు. సర్వేలోని అంశాలను గురించి వివరించారు. కుల గణన పై సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు, సామాజిక వర్గాల ప్రతినిధులు వ్యక్తపరిచిన అభిప్రాయాలను, సందేహాలను అధికారులు పరిగణన లోనికి తీసుకొని పరిష్కరించాల్సిన తగిన పరిష్కారాలను తెలియపరిచారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో కూడిన సర్వే బందం గ్రామాలలో ప్రతి కుటుంబాన్ని సందర్శించి సర్వే నిర్వహించడం జరుగుతుంది. సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ

గిరిజన కాలనీల్లో సందర్శన

ప్రజాశక్తి-కావలి రూరల్: కావలి పట్టణం ఆరో వార్డులోని కొన్ని గిరిజన కాలనీ, కాలేరి గుంట కాలనీలను ఈరోజు సిపిఎం నాయకులు సందర్శించి మిచాంగ్ తుపాను వలన ఇబ్బందులు పడుతున్న గిరిజనులను వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య మాట్లాడుతూ మిచాంగ్ తుపాన్ వలన కొవిన్ని గిరిజన కాలనీ లో ఇళ్లలోకి నీళ్లు వచ్చి వీధులు జలమయమయ్యాయని ప్రజలు వర్షాలు వలన పది రోజుల నుండి పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కాలేరిగుంటలో ఇల్లు ఉరిసి శ్లాబులు పెచ్చులూడి పడిపోయి ప్రమాదకరంగా కనపడుతున్నాయని గోడలు పగిలి కూలిపోయే పరిస్థితులు ఉన్నాయని ఏ క్షణాన కూలిపోతాయో అని భయంతో జీవనం జరిగిందని తెలిపారు. దీనివలన గిరిజనులు భయాందోళనలో చెందుతున్నారని ఆయినా అధికారులు ఇప్పటి వరకు ఈ కాలనీలను సందర్శించిన సందర్భం లేదన్నారు. కొవిన్ని గిరిజన కాలనీలో కొన్ని కాలనీలో నీళ్లు పోయి వీధులు జలమయమై ఇప్పటికీ నీళ్లలోనే పిల్లలు, పెద్దలు నడుస్తున్నారని పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని, స్థానిక నాయకులు తలపల రమణయ్య, ఈగ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెంచలయ్య

ఆంధ్ర ప్రదేశ్ బీచ్ అభివృద్ధి ప్రయత్నాలపై రాజ్యసభలో ప్రశ్నించినబీద మస్తాన్ రావు

ప్రజాశక్తి-కావలి: ఆంధ్రప్రదేశ్లో బీచ్ ల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం అందించే సహాయంపై రాజ్య సభ్యులు బీద మస్తాన్ రావు గురువారం పలు ప్రశ్నలకు సమాధానం కోరారు. 12జిల్లాల్లో 373 బీచ్‌లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోఆంధ్రప్రదేశ్,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ముఖ్యమైన బీచ్ అభివృద్ధి ప్రయత్నాల గురించి ఏ ప్రభుత్వానికి తెలుసా? అలా అయితే, రాష్ట్రంలో బీచ్ అభివద్ధికి సహాయం చేయడానికి లేదా ఏదైనా ఇతర తీరప్రాంత పర్యాటక అభివృద్ధి పథకాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు కలిగి ఉందా?అలా అయితే, దానికి సంబంధించిన వివరాలు అడిగారు. కాకపోతే, దానికి కారణాలు ఏమిటి అని ప్రశ్నించారు.కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సమాధానమిస్తూ పర్యాటక స్థలాల అభివృద్ధి ప్రధానంగా సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం/కేంద్రపాలిత ప్రాంత పరిపాలన ద్వారా చేపట్టబడుతుందన్నారు.

క్రీడలను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-కోవూరు
రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి క్రీడారంగంపై దష్టి పెట్టిన దాఖలాలు లేవని ప్రప్రథమంగా గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకుముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడలను ప్రవేశపెట్టడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆడుదాం ఆంధ్ర క్రీడలకు సంబంధించి ప్రభుత్వం నుంచి వచ్చిన క్రీడా పరికరాల కిట్లను మండలంలోని 16 సచివాలయ కార్యదర్శులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతలో క్రీడా నైపుణ్యం ఉన్నా దానిని వెలికి తీసేలా సరైన సదుపాయాలు లేవని గుర్తించిన ముఖ్యమంత్రి ఈ క్రీడల కోసం బడ్జెట్లో వంద కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ప్రైజ్ మనీ కింద 12 కోట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ క్రీడల పట్ల ప్రత్యేక దష్టి సారించి ఎక్కువ మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనేలా చూడాలన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి క్రీడల పట్ల ఆసక్తి చూపిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో వెలికి తీసిన ఆణిముత్యాలను మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ మంచి అవకాశాన్ని క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 13వ తేది వరకు ఈ ఆటల్లో ఆసక్తిగల క్రీడాకారులు ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం ఉందని ఎంపీడీవో శ్రీహరి తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జునరెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్రెడ్డి, నాగార్జున కన్స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్రెడ్డి, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, డీఎల్డీఏ డైరెక్టర్ దినేష్రెడ్డి, తహశీల్దార్ ఎం. పద్మజ, కోవూరు సిఐ డి. వెంకటేశ్వరరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్, మండల విద్యాశాఖ అధికారి రహీమ్, ఎంఇఒ-2 వై. చెంచులక్ష్మమ్మ, తదితరులు ఉన్నారు.

కిట్లు చూపుతున్న ఎంఎల్ఎ

అటల్ పించన్ యోజనతో ప్రతి ఒక్కరికీ పెన్షన్

ప్రజాశక్తి-జలదంకి
అటల్ పింఛన్ యోజన పథకం ద్వారా మనిషి జీవితంలో 60 ఏళ్ల తర్వాత నిశ్చితంగా జీవించవచ్చని జలదంకి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎం.రామకష్ణ తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు ఉన్న వారు ఈ పథకానికి అర్హులు అన్నారు. 40 సంవత్సరాల వరకు ఈ పథకంలో ప్రీమియం చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెల నెల పెన్షన్ అందుతుందన్నారు. ఉద్యోగ విరమణ చేసిన వారి వలే పెన్షన్తో భరోసా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా జీవితానికి భరోసా ఉంటుందన్నారు. గురువారం జలదంకి, గోపన్న పాలెం లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న పథకాలను ఎంపీడీఓ బి సింగయ్య వివిధ శాఖల అధికారులు ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో గోపన్నపాలెం సర్పంచ్ గండు వెంకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిజెపి యువ మోర్చా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వడ్డే శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. వికసిత్ భారత్ ప్రధాన నరేంద్ర మోడీ తోనే సాధ్యమన్నారు. కార్యక్రమం అనంతరం ఉజ్వల ఉచిత యోజన పథకం ద్వారా అర్హులైన వారికి శ్రీ మాలకొండ స్వామి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ అధినేత పులిగుంట మధుమోహన్ రెడ్డి, మేనేజర్ నిషి ల ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ కనెక్షన్లను పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంపీడీఓ బి సింగయ్య, సర్పంచ్ గండు వెంకారెడ్డి, ఎంఈఓ శ్రీధర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఈ సతీష్ బాబు, గట్టుపల్లి పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమిన్, ఏపిఎం శ్రీధర్ రావు, ఏపీవో శ్యామల, వ్యవసాయ అధికారిని బి శైలజ, అన్నవరం గోపన్నపాలెం పంచాయతీ కార్యదర్శులు రేవతి ,మౌనిక, కిసాన్ మోర్చా మండల ఉపాధ్యక్షులు వంగవరపు మధుసూదన్ రెడ్డి వాలంటీర్లు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్

వలంటీరీలపై సిఎంకు నమ్మకం

ప్రజాశక్తి-ఉదయగిరి: వలంటీరీలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2024 ఎన్నికలపై బలమైన నమ్మకం ఉంచారని జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక బిట్-1 సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి "జగనే ఎందుకు కావాలని" కార్యక్రమాన్ని కార్యదర్శి నరసయ్య అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల జెడ్పిటిసి మోడీ రామాంజనేయులు మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల గుండెచప్పుడే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని వారు అన్నారు. ఫిబ్రవరి నుంచి చేపట్టే ఇంటింటి కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు వివరించి ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలని వివరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈశ్వరమ్మ, ఇఒపిఆర్డి మల్లికార్జున, సర్పంచ్ సామ్రాజ్యం, ఎంపీటీసీ పెద్ద మస్తానీ, ఉపసర్పంచ్ ముత్తుజ, వక్స్ బోర్డ్ డైరెక్టర్ ఎస్దానీ, వార్డ్ నెంబర్ ఉప్పుటూరి శ్రీను మాజీ ఎంపీటీసీ ఉప్పుటూరి హరి, వైసిపి నాయకులు షావుకార్ రియాజ్ ,పెంచలయ్య, సురేష్, మండల స్థాయి అధికారులు, సచివాలయం సిబ్బంది, కార్యకర్తలు పాల్గొన్నారు..

పేదల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని రామానాయుడుపల్లి గ్రామ సచివాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం సర్పంచ్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం సచివాలయ పరిధిలో పేదలకు అందిన సంక్షేమ పథకాలకు వినియోగించిన రూ.16కోట్ల 26లక్షల డిస్ప్లే ను ఎంపీడీఓ నాగమణి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడచిన నాలుగు సంవత్సరాలుగా జగనన్న అమ్మఒడి, వైయస్సార్ రైతు భరోసా, ఆసరా, పెన్షన్ కానుక మొదలైన 25 సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ప్రజల వద్దకే ప్రభుత్వ పథకాలను అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పథకాలను అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ సుబ్బిరెడ్డి, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెవులు శ్రీనివాసులు యాదవ్, ఎంపీడీఓ నాగమణి, నందవరం సర్పంచ్ గాలిబోయిన రామ్మోహన్, సచివాలయ కన్వీనర్ పంగులూ రువెంకటేశ్వర్లు,, నాయకులు చంద్ర నారాయణస్వామి, రామకష్ణారెడ్డి, విఆర్ఒ, కార్యదర్శి వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజల గోడు పట్టని వైసీపీ ప్రభుత్వం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మిచౌంగ్ తుపాన్తో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతుంటే ప్రభుత్వం కానీ అధికారులు కానీ ప్రజల గోడు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు దుయ్యబట్టారు. గురువారం మండలంలోని ముదివర్తిపాలెం గ్రామంలో చెంచు కిషోర్ బాబు ఆధ్వర్యంలో ప్రజలకు వాటర్ ట్యాంకులు ద్వారా నీటిని అందించారు. ఈ సందర్భంగా ముదివర్తిపాలెం గ్రామ ప్రజలు కిషోర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శీఘకొల్లు నాగరాజు, మైపాటి సుబ్రమణ్యం, చేవూరు మోహన్, విడవలూరు నాగార్జున, సుంకర శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

చీరలు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణ ముసునూరు మర్రిచెట్టు గిరిజన కాలనీలోని కొత్త గిరిజన కాలనీలోని గిరిజనుల ఇళ్లల్లోకి నీరు చేరి ఇబ్బదులు పడుతున్న బాధితులను గుర్తించిన హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనీబాషా గురువారం వెంటనే వారికీ సాయం అందించారు. ఈ సందర్భంగా ఘనీబాషా మాట్లాడారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండారెడ్డి, హ్యాపీ సేవాసంస్థ సలహాదారులు చేవూరి. ప్రబయ్య, పెళ్లూరు. భవిష్య, పెళ్లూరు. నీరజ, అధ్యక్షులు సయ్యద్.ఘనీబాషా, వంశి సేవలందించారు.

పంపిణీ చేస్తున్న దాతలు

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు: మండలంలోని గొల్లపల్లి ఎస్టీ కాలనీలో నివాసముంటున్న కుటుంబాలకు తుపాను ప్రభావంతో ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాల కుటుంబాల వారికి ప్రభుత్వం ద్వారా అందించిన నిత్యావసర సరుకులు స్థానిక సర్పంచ్ జయంపు నారాయణమ్మ గురువారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. తాగుటానికి నీళ్లు కూడా లేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం గుర్తించి నిత్యావసర సరుకులు అందజేసినందుకు ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో. శేషారెడ్డి, వీఆర్ఏ .తిరపతయ్య, గంగవరపు ప్రసాదు పాల్గొన్నారు.

సరుకులు అందజేస్తున్న దాత

సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: నగరంలోని ఎన్టిఆర్ నగర్, రాయపుపాళెం, తదితర ప్రాంతాలలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్కుమార్ అధికారులతో కలిసి పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని అధికారులకు ఆదేశించారు. తుపాను, ఈదురగాలుల నేపథ్యంలో దాదాపు రెండు రోజుల పాటు 250 పైగా విద్యుత్ స్తంభాలు, వందలాది చెట్లు పడిపోవడం, ఎక్కడికక్కడ విద్యుత్ మెయిన్ లైన్లు డ్యామేజీ కావడం జరిగిందని, వర్షం తగ్గిన వెంటనే విద్యుత్, మునిసిపల్, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది దాదాపు 90 శాతం వరకు త్వరితగతిన సమస్యలు పరిష్కరించినందుకు వారికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గౌతం.అరుణ బాలకష్ణ, పి.షాకేష్ రెడ్డి, సుప్రియ, సుహాసినీ, నాగేంద్ర, డి.చంద్ర మోహన్, తిరుపాల్, చంగా కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేయాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: మిచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బ తిన్న వరి నారుమళ్లు, ఉద్యాన పంట నష్టాల అంచ నాలను పారదర్శ కంగా, పటిష్ఠంగా నిర్వహిం చాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని ఇందుకూరుపేట గ్రామంలో మిచౌంగ్ తుపాను దాటికి దెబ్బతిన్న వరి పంట పొలాలను కలెక్టర్ హరి నారాయణన్ పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఆనంతరం జంగాలవారి దొరువు గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న యల్లవ కాలువను కలెక్టర్ పరిశీలించి, పంట పొలాల్లో నిలిచి ఉన్న వర్షపు నీరు త్వరితగతిన వెళ్లేలా అవసం ైమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దెబ్బ తిన్న వరి నారుమళ్ల, ఉద్యాన పంట నష్టాల అంచనాలను పారదర్శకంగా, పటిష్ఠంగా నిర్వహించడంతో పాటు పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు రాయితీతో విత్తనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్బయ్య, వ్యవసాయ శాఖ ఎడి రాజ్ కుమార్, ఎంపిడిఓ నాగేంద్ర, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

10న కాకర్ల మెగా మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-ఉదయగిరి: నియోజకవర్గంలో చెవి ముక్కు గొంతు సమస్యలతో బాధపడుతున్న వారికి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ టిడిపి నియోజకవర్గ నాయకులు కాకర్ల సురేష్ ఉచిత మెడికల్ క్యాంప్ ను ఏర్పాటు చేశారని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన డాక్టర్ల చే ఈ మెగా మెడికల్ క్యాంప్ డిసెంబర్ 10వ తేదీ ఉదయం 10గంటలకు వింజమూరు మండల కేంద్రంలోని బొమ్మరాజు చెరువు ఎదురుగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో వైద్యసేవలు అందించడం జరుగుతుం దన్నారు. తప్పక ఈ సదావకాశాన్ని ఆరోగ్య సమస్య లున్న నియోజకవర్గం ప్రజలందరూ తప్పక వినియోగించుకోగలరని నియోజక వర్గం నలు మూలలు నుండి వైద్యం నిమిత్తం మెడికల్ క్యాంపునకు విచ్చేయువారికి భోజన సదుపాయములతో పాటు రవాణా ఖర్చులను చెల్లించి వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా చెవిటి మిషన్లను సైతం అందించడం జరుగుతుందని తెలిపారు.

ప్రతి రైతునూ ప్రభుత్వం ఆదుకుంటుంది

ప్రజాశక్తి-కోవూరు : అకాల వర్షాలు, తుపాన్ కారణంగా ఉద్యానవన పంటలు, వరి సాగు చేసిన రైతులు నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఈ విషయంలో ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్ బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలంలోని ఇనమడుగు గ్రామంలో ఇటీవల తుపాన్ కారణంగా దెబ్బతిన్న ఆకు తోటలు, అరటి సాగు తోటలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అకాల వర్షాలు, తుపాన్ కారణంగా నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని ఈ విషయంలో ఎటువంటి పక్ష పాతం లేకుండా పంట నష్టం అంచనాలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో దెబ్బతిన్న అరటి, తమలపాకు తోటలను నిశితంగా పరిశీలించి రైతులను ఆందోళన చెందవద్దని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాదొడ్డి, నాగార్జున కన్స్ట్రక్షన్స్ అధినేత వంసత్కుమార్రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మీరారెడ్డి, వెంకటరమణారెడ్డి, సుధీర్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఉద్యానవన శాఖ అధికారి విశాల్ గ్రామ వ్యవసాయ సహాయకులు శ్వేతలేఖ, రైతులు ఉన్నారు.

సచివాలయాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని పెగళ్లపాడు, చిలకపాడు గ్రామ సచివాలయాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని సర్పంచ్ చెవుల ప్రణవి ఆధ్వర్యంలో జరగగా,ఎంపీడీఓ నాగమణి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిఎం కిసాన్సమ్మాన్ నిధి కింద రైతులకు సంవత్సరానికి రూ 6వేలు వారి ఖాతాల్లో జమచేస్తుందన్నారు. పధానమంత్రి ఆవాస్ యోజన, ఫసల్ బీమా యోజన, పోషణ్ అభియాన్, భారత్ ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన తదితర పథకాలను ప్రవేశ పెట్టారన్నారు.మహిళలకు జన్ ధన్ పథకం కింద బ్యాంకుల్లో ఉచితంగా అకౌంట్లు ఓపెన్ చేయించారన్నారు.అనంతరం ఉజ్వల పథకం కింద 40మంది లబ్ధిదారులకు గ్యాస్ సిలిండర్లు అందజేశారు.కేంద్రం ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు రూ.5లక్షలు వైద్య సాయం అందజేస్తుందన్నారు.ఆయుష్మాన్ భారత్ కింద హెల్త్ కార్డులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కష్ణాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మస్కూర్ అహ్మద్, ఏపీఓ సునీల్ కుమార్, హౌసింగ్ ఏఈ పెంచలయ్య, ఆరోగ్య విస్తరణాధికారి జావీద్, సూపర్ వైజర్ తిరుపతమ్మ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ హరీష్, వైసీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ చె వుల శ్రీనివాసులు యాదవ్, రామకష్ణారెడ్డి, మండల పంచాయతీ కార్యదర్శి భరత్,, హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మనోహర్, వైద్యసిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకల్లో ఎంఎల్ఎ మేకపాటి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు వైసిపి నాయకులు చెరుకూరు శ్రీనివాసులునాయుడు (జెసిబి శీను) నూతన గహ ప్రవేశ వేడుకలకు గురువారం ఆత్మకూరు నియోజకవర్గ శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు.నెల్లూరుపాళెంలో శ్రీనివాసులునాయుడు నూతన గహానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి పాల్గొని చెరుకూరు శ్రీనివాసులునాయుడు దంపతులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అభిరామ్ ఆసుపత్రి అధినేత మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్లు శ్రావణ్ కుమార్, మేకపాటి దీప్తి , ప్రణీత్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్య నాయుడు, శివ కోటారెడ్డి ,పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, సర్పంచ్ సతీష్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలు మార్పు కోరుతున్నారు..

ప్రజాశక్తి-ఉదయగిరి: రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు మార్పు కోరారని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేత సోము అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని నాటి ఇందిరా గాంధీ నుండి, నేటి రాహుల్ గాంధీ వరకు తెలుగు ప్రజల హదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

వరి నారుమళ్లు పరిశీలన...

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని లింగంగుంటలో వరి నారుమళ్లను వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. మూడు రోజుల నుంచి నారు మడి నీటిలో మునిగి ఉన్నందున పైరులో ఉన్న నీరు బయటికి పోవడానికి కనీసం మూడు రోజులు సమయం పడుతుందన్నారు.కనుక పైరు కుళ్లి పోతుందని రైతులు ఆలస్యం చేయకుండా మళ్లీ నారు మడి వేసుకోవడం మంచిదని రైతులకు సూచించారు.దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారంగా ప్రభుత్వం 80శాతం సబ్సిడీ ద్వారా,అందజేస్తుంది

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 18వ వార్డు పరిధిలోని వందూరు గుంటలో 30 సంవత్సరాలకే మంచానికి పరిమితమైన నాగమల్లేశ్వరి దీనస్థితి గురించి ఇటీవల టీవీ ఛానల్ లో ప్రచారం కావడంతో. విషయం తెలుసుకొని చలించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరీ కమిటీ మాజీ సభ్యుడు, ఏఎస్ఆర్ డిగ్రీ కళాశాల చైర్మన్ మట్లీ సురేంద్ర రెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి 15 వేలు ఆర్థిక సహాయం అందించారు. సురేంద్ర రెడ్డి, బాధిత కుటుంబానికి భవిష్యత్తులో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అంతేకాకుండా ఎవరైనా అనారోగ్యాల పాలై అవస్థలు పడుతున్న సందర్భంలో వారి ఇంటికి వెళ్లి నగదు అందజేసి వారిని ఆదుకోవడం ఆయన గొప్పతనం. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యునిగా అధికారులతో డివిజన్ లోని ఎస్సీ,ఎస్టీల సమస్యలను వారితో చర్చించి పరిష్కరించే విధంగా కషి చేశారు.

సాయం అందజేస్తున్న దాత

కులగణన సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

ప్రజాశక్తి-కోవూరు
మండలంలో ఈ నెలలో ప్రారంభించనున్న కులగణన సర్వేకు కుల సంఘాలు, ప్రజలు పూర్తిస్థాయిలో సర్వే బందానికి సహకరించాలని ఎంపీడీఓ శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఈ కులగణనకు సంబంధించి వివిధ కుల సంఘాలు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతి నిధులతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్వేకు వచ్చే బందానికి ఇంట్లో ఉన్న ఎటువంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదన్నారు. కేవలం వారి వివరాలు, కులం, తదితర విషయాలు మాత్రమే వివరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఆదేశించిన ఈ కులగణన సర్వే పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి, పార్వతి, తదితరులు ఉన్నారు

ఆఫ్రాన్ మరమ్మతుపనులు చేపట్టాలి

ప్రజాశక్తి-అనంతసాగరం
సోమశిల జలాశయం కింది భాగం ఉన్న ఆఫ్రాన్ మరమ్మతు పనులు చేపట్టి సోమశిల జలాశయంను కాపాడాలని ప్రభుత్వాన్ని సిపిఎం కార్యదర్శి అన్వర్ బాషా డిమాండ్ చేశారు. జిల్లాలో సోమశిలలో ఒక జలాశయం ఉండేదని పిల్లలు చరిత్ర పాఠాలలో చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్ర ప్రభుత్వం త్వరగతిన చర్యలు తీసుకొని సోమశిల జలాశయాన్ని కాపాడాలన్నారు. జలాశయం వల్ల జిల్లా ప్రజలకు సాగు,తాగునీరు, జల విద్యుత్తు జిల్లా ప్రజలకు అందుతున్నాయన్నారు .మళ్లీ భారీ వర్షాలు కురిస్తే సోమశిల జలాశయం మొత్తం నాశనం అయ్యే పరిస్థితి కలుగుతుందని పేర్కొన్నారు.దీనిపై జిల్లాలో ఉండే ఎమ్మెల్యేలు, ఎంపిలు ఇతర ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుని వచ్చి సోమశిల జలాశయాన్ని కాపాడాలని కోరారు. సోమశిల జలాశయాన్ని కాపాడు కోవడంలో జిల్లా ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని సిపిఎం ప్రజలకు పిలుపునిచ్చింది.

అద్దాల మండపం ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలం డీసిపల్లిలో శ్రీ పంచముఖ శక్తి గణపతి దేవస్థానమునకు కోనసముద్రం గ్రామానికి చెందిన బెంగుళూరు వాస్తవ్యుడు శ్రీ కన్నమనేని నాగేశ్వరరావు- అరుణ దంపతులు భూరి విరాళం సమర్పించారు. గురువారం వారు స్వామివారి దేవస్థానం వద్ద అద్దాల మండపం ఏర్పాటు పనులు ప్రారంభించారు.కన్నమనేని నాగేశ్వరరావు - అరుణ కుటుంబ సభ్యులకు పంచముఖ శక్తి గణపతి దేవస్థానం తరపున కమిటీ సభ్యులు గ్రామస్తులు హృదయ పూర్వక ధన్యవా దాలు తెలియజేశారు.

మిరప పంట పరిశీలన

ప్రజాశక్తి-అనంతసాగరం: మండలంలోని బొమ్మ వరం అగ్రహారం రైతు భరోసా కేంద్రం పరిధిలోని తొలిజాపురం గ్రామంలో మిరప పంటలను డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి దేవసేనమ్మ, కె వి కె సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమారి పరిశీలించారు. మిరప తోటలలో వడలు తెగులు,వేరు కుళ్ళు తెగులు అకాల వర్షాల వలన వచ్చినదని దీని నివారణకు బ్లైటాక్స్ మూడు గ్రాములు లీటర్ నీటికి కలిపి మొదలు తడిచేలా పోయాలన్నారు .కార్యక్రమంలోఆత్మ డిప్యూటీప్రాజెక్ట్ డైరెక్టర్ శివ నారాయణ, అగ్రికల్చర్ డి ఆర్ సి అధికారి శైలజ కుమారి, మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, రమ్య, పార్వతి, గ్రామ వ్యవసాయ సహాయకులు, శ్రీమతి లక్ష్మీదేవి సర్పంచ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన **యామాల లక్ష్మీ,** భర్త **శీనయ్య,** అబ్బీసాహెబ్ కండ్రిగ గ్రామం, వెంకటాచలం మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనువారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమే మనగా:- నా క్లయింట్ వెంకటాచలం మండలం, చౌటపాళెం గ్రామ పంచాయితీలో చేరిన కనుపూరు బిట్-2 మజరా అబ్బీ సాహెబ్ కండ్రిగ గ్రామంలోని ఖాతా నెం.**719** రు, సర్వే నెం. **597-పి1ఎ** రులో య**1-10** ట్లు లేక **0.445** హెక్టార్లు మాగాణి భూమిని **1.యామాల రమణయ్య, తండ్రి మస్తానయ్య, 2. మల్లి పద్మ, భర్త మల్లి శ్రీనివాసులు** మరియు **3. ఉప్పు శాంతి,** భర్త **ఉప్పు పద్మయ్య** అను వారల వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: **16-08-2023** డాక్యుమెంటు నెం.**3389/2023** ద్వారా కొనుగోలు చేసినారు. నా క్లయింట్ సదరు ఒరిజినల్ డాక్యుమెంటును కవరులో పెట్టుకొని తే**20-10-2023** దిన తన నివాసం నుండి బస్సులో బయలు దేరి నెల్లూరు నగరంలోని ఎం.జి.మాల్ సెంటర్ వద్ద బస్సు దిగి అక్కడ పని చూసుకొని సదరు డాక్యుమెంటును జెరాక్స్ తీసుకొనుటకు అదే సెంటర్ లో ఉన్న జెరాక్స్ షాపుకు పోవు చుండగా మార్గమధ్యములో ఒరిజినల్ డాక్యుమెంటు కవరు లో నుండి జారిపడిపోయినది. సదరు ఒరిజినల్ డాక్యుమెంటు నెం.**3389/2023** రు ఎవ్వరి కైనను దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును. సదరు ఒరిజినల్ డాక్యుమెంటును ఉపయోగించి ఎవ్వరైనా ఎట్టి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవు. అవి నాక్లయింటును బద్దగించవు.

ఇట్లు
కె.ఎల్.నారాయణ రావు, బి.కాం., బి.ఎల్.,
అడ్వకేట్
డోర్ నెం.23/1039, మేడమీద, కోర్టు భవనం ఎదురుగా, నిజాం హాస్పిటల్ రోడ్, అరవింద నగర్, నెల్లూరు-3,
సెల్: **93900 16123, 94914 48147**